కె శ్రీనివాస్

# సంపాదకీయాలు

ఎమెస్కో

# ఇందులో


ఎందుకంటే... 8

**అంతర్జాతీయం**

1. సద్దాం ధిక్కారం 13
2. ఏది సత్యం? ఏదసత్యం? 31
3. చిన్నపోదుపు, పెద్ద గెలుపు 42
4. నియంత మరణం 57
5. నరహంత మరణం 82
6. చీకటిదీవికి చెల్లు 138
7. యుద్ధం తరువాత...? 147
8. నమస్తే ఒబామా! 203
9. మౌలిక సమీక్ష జరగాలి 228
10. నెత్తుటి అధ్యాయం 231
11. గడాఫీ పతనం 243
12. రేపటి క్యూబా 360

**జాతీయం**

1. చరిత్ర చమత్కారాలు 21
2. 'సుపారీ' పోలీసులు 61
3. రాజీ తగదు 76
4. ముంబై మీది, మనదీ 85
5. సరికొత్త అవకాశవాదం 102
6. విజయం, అపజయం 105
7. చీకటి రోజులు 190
8. విరమణ కాదు, వాయిదా 252
9. రాహుల్ చింతన 283
10. విజేతలు, పరాజితులు 313
11. చర్చలు పునఃప్రారంభించాలి 355
12. శూన్యమాసం 369
13. భద్రత, అభద్రత 381
14. ప్రణబ్ ప్రసంగం 399
15. మూకహత్యలు 402
16. కేరళ కోలుకోవాలి 414
17. సెమీఫైనల్స్ 423
18. మతం–వాదం 438
19. చతుర ప్రసంగం 450
20. పేరు, ప్రతిష్ఠ 462

**ఉమ్మడి రాష్ట్రం, విభజన**

1. పల్లె కన్నీరు 17
2. పాలమూరు గోస 28
3. హైదరాబాద్ జిందాబాద్ 64
4. శూన్య 'హస్తం' 79
5. ఆశ్చర్యకర ఫలితాలు 99
6. గొప్ప విడుదల 108
7. తెలంగాణ మలుపు 120
8. తెలంగాణ ఆట 135
9. కాపాడుకుందాం! 153
10. ఇదేమి పాలన! 162
11. సంబరం సంక్షోభం 165
12. చిదంబరం చిచ్చు 168
13. సంక్షోభం సశేషం 172
14. బలిదానాలు వద్దు 176
15. శుష్కవిధానం 183
16. ఇది ఎమర్జెన్సీయా? 186
17. అవాంఛనీయం 210
18. అపశ్రుతులు 219
19. కృష్ణ! కృష్ణ!! 222
20. తీగ లాగండి 234
21. మానవీయ సంక్షోభం 261
22. మాట్లాడండి 292

23. ఇక ఢిల్లీ చలో 298
24. కీలక ఘట్టం పూర్తి 304
25. చివరి షాట్ 307
26. అనంతర పరిస్థితి 310

**రెండు తెలుగు రాష్ట్రాలు**

1. విశాఖ నిర్ణయాలు 316
2. ప్రభుత్వ బాధ్యత 319
3. కేబినెట్ నిర్ణయాలు 322
4. ఆంధ్ర రాజధాని 328
5. అవేమి మాటలు? 334
6. ఇప్పటికయినా... 337
7. పొరపాటు ఆలోచన 378
8. సాహసవ్యూహం 420
9. ఘనవిజయాలు 426
10. చిరుగొంతులు 435
11. ప్రతినాయక పాలన 453

**సామాజికం**

1. విలువలు– స్వేచ్ఛ 35
2. అభివృద్ధి బాధితులు 39
3. రాకాసి నగరాలు 53
4. మృత్యుకూపాలు 70
5. జనారణ్య రోదన 73
6. 'పోస్ట్'మార్టమ్ 93
7. చూపుడువేలు 96
8. తరువాత..? 129
9. అంబేద్కర్ ఆలోచనలు 225
10. పావలా మరణం 240
11. జనం వాణి 267
12. విషభాషణ 280
13. గురి తప్పిన 'విజ్ఞానం' 286
14. మరింత జటిలం 349
15. ముగింపు పలకండి 387
16. మరో దారుణం 432

**నిర్బంధాలు, హక్కులు, న్యాయం**

1. కీలకఘట్టం 25
2. చారిత్రాత్మకం 46
3. కారా'గృహాల' నుంచి... 50
4. సముచిత ఆదేశం 132
5. జీవితహక్కుకు జై 141
6. మరోసారి అదే దృశ్యం 150
7. సహనమే సంస్కృతి 194
8. ఏది సహజీవనం? 200
9. బినాయక్‌సేన్ 213
10. గోధ్రా శిక్షలు 216
11. 'బీల'కు మరో గెలుపు 237
12. రహస్య సమాధులు 249
13. కసబ్ ఉరి 273
14. మరి ఆండర్సన్ సంగతి? 289
15. అశక్త బిల్లు 301
16. పరువునష్టం 352
17. కేరళ ఎన్‌కౌంటర్ 363
18. కుట్రలు, కేసులు 417
19. సాహసం 444
20. ఎట్లా ఉన్నారో? 447
21. వామపక్ష ఎన్‌కౌంటర్‌లు 474
22. అపూర్వమే 477

**భాషా సంస్కృతులు**

1. జనజాతర 88
2. గిడుగు స్ఫూర్తి 111
3. కళా స్వేచ్ఛ 114
4. 'లెస్స' భాష 123
5. సృజనకు ఆస్కారం 144

6. నూరేళ్ల నవ ఢిల్లీ 255
7. పుస్తకం వర్ధిల్లాలి 258
8. విధానం కావాలి 277
9. భాషాదినోత్సవాలు 346
10. అకాడమీకి స్వాగతం 372
11. భారతి సప్తతి 384
12. కవి గూడు చెదిరింది 393
13. సంబరం తరువాత... 396
14. చెరిగిన 'చిహ్నం' 405
15. గోలకొండ 500 429
16. వహ్, తాజ్! 390
17. రాజుగారి కవిత్వం 465
18. ప్రవాస కథనాలు కావాలి 468

**నివాళులు**

1. కవిశిఖరం 67
2. 'కథా' నాయకుడు 91
3. ఒక అధ్యాయం 117
4. రాజర్షి 126
5. భూమిపుత్రుడు 156
6. గొంతులేనివారి గొంతు 159
7. నటరాజ్యంలో మహామంత్రి 180
8. సాటి లేని శంకరన్ 197
9. న్యాయ సాధకుడు 206
10. శ్రద్ధాంజలి 246
11. సత్యమూర్తిత్వం 264
12. కొండంత లోటు 270
13. 'బాటసారి'కి కడసారి 295
14. భాష్యకారుడు 325
15. ప్రజల మనిషి 331
16. అసమాన నేత 340
17. అక్షర యోధుడు 343
18. కోటికొక్కరు 358
19. ధీరనాయకి 366
20. కవిత్వ వసంతరాయలు 375
21. ముగిసిన అధ్యాయం 408
22. ఆయన మార్గం 411
23. సృజనాత్మక ధిక్కారస్వరం 441
24. గాంధీసారం 456
25. ఆయన లేని పదేళ్లు 459
26. ఆదర్శం, అక్షరం 471

# సద్దాం ధిక్కారం

గురువారం నాడు ఇరాక్ మాజీ అధ్యక్షుడు సద్దామ్ హుస్సేన్‌ను టెలివిజన్‌లో చూడడానికి, అతను అన్న మాటలేమిటో వినడానికి, అతని హావభావాలను గమనించడానికి ప్రపంచవ్యాప్తంగా వ్యక్తమైన ఉత్కంఠ అసాధారణమైనది. అంతటి కుతూహలానికి తగినట్టుగానే, సద్దామ్ హుస్సేన్ తన గాంభీర్యంతో, నిబ్బరంతో తన అభిమానులను, వ్యతిరేకులను కూడా ఆకట్టుకున్నారు. గత డిసెంబర్ 13 నాడు అమెరికన్ సేనల చేతికి చిక్కినప్పుడు, చింపిరి జుట్టుతో నిస్సహాయంగా శూన్యదృక్కులతో కనిపించిన సద్దామ్ చిత్రం ఇప్పుడు చెరిగిపోయింది. బోనులో సైతం మొక్కవోని ఆత్మ విశ్వాసం ప్రదర్శించి, అమెరికా అధ్యక్షుడు జార్జిబుష్‌ను కూడా చరిత్రబోనులోకి ఈడ్చడానికి ప్రయత్నిస్తున్న పోరాటకారుడి రూపం అవతరించింది. బలవంతుడిపై బలహీనుడు చేసే ధిక్కారం ఎప్పుడూ ముచ్చటగానే ఉంటుంది.

సద్దాం హుస్సేన్ నిర్బంధం గురించి అమెరికన్లు చెబుతున్న కథనాన్ని సద్దాం కుటుంబసభ్యులతో సహా అనేకులు ఆనాడే అనుమానించారు. సద్దాం లొంగిపోయే ఘటం కాదని సానుభూతిపరులు భావిస్తే, అతను లొంగిపోకుండా ఆత్మహత్య చేసుకుని ఉంటే బాగుండేదని వ్యతిరేకులు వ్యాఖ్యానించారు. శత్రువు విషయంలో అతను రాజీపడడన్న అభిప్రాయం సర్వత్రా ఉండేది. సద్దాంకు ఉన్న ఆ ప్రతిష్ఠను అతని నిర్బంధ సన్నివేశం ద్వారా భగ్నం చేయగలిగామని అమెరికా సంతోషించింది. అయితే, చెరలో ఉన్న సద్దామ్ తన ఇంటరాగేషన్‌కు ఏ మాత్రం సహకరించడం లేదన్న వాస్తవాన్ని అమెరికా దాచలేకపోయింది. 'నిజం చెప్పడం అతనికి అప్పుడూ తెలియదు, ఇప్పుడూ తెలియడం లేదు' అని బుష్ స్వయంగా ఒకసారి వ్యాఖ్యానించారు. అభియోగాలు మోపి కోర్టులో హాజరుపరుస్తున్నప్పుడు సద్దాం ఎట్లా వ్యవహరిస్తాడో ఇరాక్ తాత్కాలిక ప్రభుత్వ భద్రతాసలహాదారు మువాషక్ అల్–రుబై ముందే సూచనలు ఇచ్చారు. 'చేసిన తప్పులకు లెంపలేసుకునే సద్దాంను చూద్దామని ఆశపడితే నిరాశే మిగులుతుంది, అతనిలో ఏ మాత్రం పశ్చాత్తాపం లేదు' అని ఆయన చెప్పారు.

లక్షా నలభై వేలమంది అమెరికన్ సేనలు, మరో పాతికవేల మంది ఇతర దేశాల సైనికుల పహారా కింద, అమెరికా రచించి రూపొందించిన న్యాయసూత్రాల నీడలో, అమెరికా నియమించి ఐక్యరాజ్య సమితి ముద్ర సంపాదించిన తాత్కాలిక ప్రభుత్వం – సద్దామ్ హుస్సేన్ మీద అభియోగాలను మోపింది. తానింకా ఇరాక్ అధ్యక్షుడినేనని సద్దామ్ హుస్సేన్ బోనులో చెప్పడం – ఏదో భ్రమాలోకంలో ఉండడం వల్లనో, అహంకారం వల్లనో కాదు. తనను విచారించే ప్రభుత్వానికి, న్యాయవ్యవస్థకు ఎటువంటి చట్టబద్ధతా, న్యాయబద్ధతా లేదని చెప్పడానికే అతను తనను అధ్యక్షుడిగా చెప్పుకున్నాడు. కోర్టు హాలులో అరగంట సేపు జరిగిన తతంగంలో సద్దామ్ హుస్సేన్ ఆ ప్రక్రియను, దాని నిర్వాహకులను ప్రశ్నించడమే ప్రధానంగా కనిపిస్తుంది. రానున్న నెలలలో జరిగే విచారణల్లో సద్దామ్ వ్యూహాన్ని ఇది సూచిస్తుంది.

సద్దామ్ హుస్సేన్ ఇరాకీ ప్రజల విషయంలో నేరస్థుడా కాదా అన్న ప్రశ్నను వర్తమాన సందర్భంనుంచి వేరుచేసి సమాధానం వెదకలేము. ఆ ఒక్కప్రశ్న మీదే ఇరాక్ ప్రజలలో అభిప్రాయసేకరణ జరిపితే అధికులు అతను నియంత అనీ, శిక్షార్హుడనీ చెబుతారు కూడా. అతని ప్రభుత్వం అనేక దారుణమైన నేరాలు చేసింది. అసమ్మతిని అణచివేసింది, తిరుగుబాట్లను రక్తపాతంలో ముంచింది. ఇరాక్‌పాలకుడిగా అతను వాటన్నిటికీ జవాబుదారీయే. కానీ, ఇప్పుడు జరుగుతున్న విచారణ – ఆ జవాబుదారీతనం కోసమేనా? అటువంటప్పుడు ఇరాక్ మీద దండెత్తడానికి ముందు సద్దామ్ హుస్సేన్ కు 48 గంటల వ్యవధి ఇస్తూ, జార్జి బుష్ అల్టిమేటమ్ ఎట్లా ఇవ్వగలిగారు? దేశం వదిలిపెట్టి వెళ్లిపోతే క్షమిస్తామని ఎందుకు చెప్పారు? అమెరికా ఆక్రమణకు స్వాగతం పలికి దాసోహం అనకపోవడం వల్లనే కదా నేడు సద్దామ్ బందీగా ఉన్నది! సద్దామ్ మీద యుద్ధానికి కానీ, ఇప్పుడు కీలుబొమ్మ ప్రభుత్వం ద్వారా విచారణకు కానీ కారణం ఒకటే – అమెరికాను అతను ధిక్కరించడం, పశ్చిమాసియాలో అమెరికా ప్రయోజనాలను దెబ్బతీసే విధంగా అరబ్ జాతీయవాదాన్ని ప్రోత్సహిస్తూ దేశానికి మించిన నేతగా ఎదగాలని ప్రయత్నించడం, అగ్రరాజ్యం పెత్తనాన్ని ఎదిరించి చమురు వనరుల మీద స్థానికులకే నిర్ణయాధికారాన్ని కోరడం. ఆ కారణాన్ని మభ్యపరిచి, సొంతదేశంలో సొంతప్రజలమీద అతను చేసిన అఘాయిత్యాల మీద విచారణ అన్న పవిత్ర ఉద్దేశ్యాన్ని అమెరికా, దాని మద్దతుదేశాలు ప్రకటిస్తున్నాయి. సద్దామ్ తన నేరాలకు జవాబు చెప్పుకోవాలని భావిస్తున్న ఇరాకీలు, అరబ్ దేశాల ప్రజలు కూడా – అమెరికా కంగారూ సంచిలో వెలసిన తాత్కాలిక ప్రభుత్వానికి అతనిని విచారించే అధికారం లేదని భావిస్తున్నాయి. ఇప్పుడు అధికారంలోకి వచ్చిన 'ద్రోహుల' కంటె సద్దామ్ వేయిరెట్లు నయమనే వారు కొందరైతే, ఇప్పుడు ఇరాక్‌కు ఆక్రమణ నుంచి స్వేచ్ఛే ప్రధానం తప్ప సద్దాం కాలం నాటి నేరాలపై విచారణ ముఖ్యం కాదని మరి కొందరంటున్నారు.